క్లుప్తంగా

వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన సమన్వయకర్త వాణి



సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి గురువారం విశాఖపట్నంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో సమస్యలు, వివిధ కార్యక్రమాల నిర్వహణ, పార్టీ పరిస్థితులను వివరించారు.

ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మోహనరావు

ఇచ్ఛాపురం రూరల్: మండలం, మున్సిపాలిటీ పరిధిలో రైతుల వద్ద ఉన్న ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మండల వ్యవసాయాధికారి టి.భార్గవి అన్నారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన గురువారం ఇచ్ఛాపురం ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, ఎంఈఓ కురమాన అప్పారావు, ఆర్అండ్‌బీ జేఈ మోహనరావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఉప తహసీల్దార్ బి.శ్రీహరి అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి సాయం



సాయం అందిస్తున్న దాతలు

టెక్కలి రూరల్: టెక్కలి జిల్లా ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పలిటిరి రాజు క్యాన్సర్ బారిన పడ్డారు. విషయం తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ లింగాల రమేష్, మరికొందరు సభ్యులు గురువారం బాధిత కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించినట్లు అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రికి బెంచీల వితరణ



బెంచీలను ఏర్పాటు చేస్తున్న దాతలు

టెక్కలి: పట్టణానికి చెందిన విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి ఉర్జాన మేరీ నారాయణ టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తన వంతు సాయంగా రోగుల కోసం నాలుగు సిమెంట్ బెంచీలను వితరణగా అందజేశారు. ఆసుపత్రిలో సత్యసాయి నిత్యాన్నపూర్ణ సేవా పథకం ప్రాంగణం వద్ద భోజనాలకు వచ్చే రోగుల సౌకర్యార్థం వీటిని సమకూర్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆర్.రామచంద్రరావు, జి.వి.రెడ్డి మాస్టారు, సేవా పథకం ప్రతినిధులు చంటి, అన్నపూర్ణమ్మ, జగదీష్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత



సంతోష్‌కుమార్‌కు సాయమందిస్తున్న దాతలు

మందస: మండలంలోని మూలిపాడు గ్రామానికి చెందిన తెలుకుల సంతోష్‌కుమార్ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. పేద కుటుంబం కావడంతో ఇద్దరు కుమార్తెలతో బతుకు భారంగా గడుస్తోంది. విషయం తెలుసుకున్న తెలుకుల సంక్షేమ సంఘం నాయకులు రూ.21 వేలు ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. సంఘ నాయకులు తెలుకుల సురేష్, డొంబురు, భీమారావు, రాధాకృష్ణ, కృష్ణారావు, సూర్యనారాయణ, అర్జున పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ వితరణ

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో వెలసిన కంచమ్మతల్లి దేవస్థానానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు సంజయ్ కుమార్ శర్మ(టిల్లు)–ప్రమీల దంపతులు గురువారం కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సోంపేట : మండల విద్యావనరుల కేంద్రంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని మండల విద్యాశాఖాధికారి ఎస్.జొరాడు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఇన్‌చార్జి డాక్టర్ నగిరి మోహనరావు, సోంపేట అధ్యక్షులు బుమ్మ ఈశ్వరరావు పాల్గొన్నారు.

● కళలవిందు..



బుడికి వాయిస్తున్న అసిరయ్య

పలాస మండలం గురుదాసుపురంలో గురువారం సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా జానపద కళాజాతర జరిగింది. ఈ సందర్భంగా కళాకారులు తమ విన్యాసాలతో అలరించారు. – పలాస/కాశీబుగ్గ



థింసా నృత్యం చేస్తున్న గిరిబాలికలు



బొద్దపాడు కాళిమాత నృత్యం

పల్లెగూటికి పండగొచ్చింది

పల్లెలు పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయి. ఖరీఫ్ వరికోతలు ముగిసి ధాన్యరాశులు కళ్లాల్లో అందంగా అలరారుతున్నాయి. రైతన్నలు పంటచేతికందిన ఆనందంతో మురిసిపోతున్నారు. ఇతర రాష్ట్రాలలో ఉద్యోగాల నిమిత్తం పనిచేస్తున్న వారంతా గ్రామాలకు తిరిగివచ్చిన నేపథ్యంలో ప్రతి ఇంటా పండగ సంబరం నెలకొంది. – సాక్షి నెట్‌వర్క్



కవిటి: పెద్దలపేరిట సిద్ధేశులకు భత్యాలు అందిస్తున్న రైతులు



కవిటి: గంగిరెద్దుల సందడి



సోంపేట: జూనియర్ కళాశాల విద్యార్థులు వేసిన రంగవల్లిక



సోంపేట: జూనియర్ కళాశాల ఆవరణలో భోగిమంట

యువతతోనే దేశాభివృద్ధి

టెక్కలి: యువత పైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని సెట్‌శ్రీ సీఈఓ వి.వి.ప్రసాదరావు, పర్యాటక శాఖాధికారి డి.నారాయణరావు అన్నారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో 'డిక్లమేషన్ కంటెస్ట్ ఆన్ మై బర్త్ –వికసిత భారత్' అనే అంశంపై విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన టి.షణ్ముఖరావు, ఎస్.అవినాష్, జె.అప్పన్న తదితర విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం గణాంకాధికారి డి.శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డి.విష్ణుమూర్తి, కె.వేణుగోపాల్, శ్రీకాంత్, బి.రాజేష్, కె.కిరణ్‌కుమార్, బి.శివకుమార్ పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

బాల్య వివాహాలను అరికడదాం

సంతబొమ్మాళి: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఏపీఎం సూర్యనారాయణ అన్నారు. సంతబొమ్మాళి వెలుగు కార్యాలయంలో గురువారం బాల్యవివాహ నిషేధ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బాలల రక్షణ విభాగం కౌన్సిలర్ ధర్మాన సీతారాములు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సీహెచ్ రమణమ్మ, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ ఎస్.వైకుంఠరావు పాల్గొన్నారు.

కవిటి: బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై స్వయంశక్తి సంఘాల సభ్యులు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఏపీఎం కె.గోవిందరావు అన్నారు. గురువారం కవిటి మండల మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఎంఎస్ సభ్యులు

ఆదివాసీ హక్కుల సాధనకు పోరాటం

మందస: ఆదివాసీ హక్కులకై పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధరావు అన్నారు. మండలంలోని కొండలోగాంలో గల సవర చిలకమ్మ అలియాస్ మంత్రిబుడి స్థూపం వద్ద గురువారం 29వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, కార్యదర్శి భైరి కూర్మారావు, ఐఎఫ్టీయు జిల్లా కన్వీనర్ జుత్తు వీర్రాస్వామి, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్, పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, అరుణోదయ సాంస్కృతిక జిల్లా అధ్యక్షుడు సొర్ర రామారావు, కోదండ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాధవరావు

ధనుంజయరెడ్డికి సత్కారం

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ జిల్లా కల్చరల్ వింగ్ జాయింట్ సెక్రటరీ తిప్పన ధనుంజయరెడ్డి ఇటీవల తెలంగాణలో నంది అవార్డు పొందిన నేపథ్యంలో గురువారం ఇచ్ఛాపురం ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సిబ్బంది ఆత్మీయ సత్కారం చేశారు. జానపద కళారంగంలో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



తిప్పన ధనుంజయరెడ్డిని సత్కరిస్తున్న అధికారులు, నాయకులు

కోటబొమ్మాళి ఈఓగా నరేష్

కోటబొమ్మాళి: మేజర్ పంచాయతీ కోటబొమ్మాళికి ఎఫ్ఏసీ ఈఓగా బి.నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నరేష్ ప్రస్తుతం సరియాపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఈఓగా పనిచేస్తున్న చింతాడ సన్యాసిని కోటబొమ్మాళి పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌గా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ ఉత్తర్వులు జారీచేశారు.

ఎనీ టైం మొరాయింపు



మూసి ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం

కోటబొమ్మాళి: మండల కేంద్రం కోటబొమ్మాళిలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఏటీఎం సెంటర్ ఎప్పుడు చూసినా మూతపడే కనిపిస్తోంది. వారం రోజులుగా ఏటీఎం సేవలు అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంక్రాంతి సీజన్ కావడంతో డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు అవస్థలు తప్పడం లేదని చెబుతున్నారు. ఈ విషయమై బ్రాంచి మేనేజర్ లక్ష్మీనారాయణ వద్ద ప్రస్తావించగా త్వరలోనే ఏటీఎం సేవలు పునరుద్ధరిస్తామని చెప్పారు.

సూదికొండలో సంతకాల సేకరణ



కాశీబుగ్గ: భారతరత్న అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం సూదికొండ సచివాలయం వద్ద నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బడగల బళ్లయ్యనాయుడు, పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, పరిసర ప్రాంత ప్రజలు సంతకాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బగాది సింహాచలం, సీపాన శ్రీరాములు, మార్పు చిన్నా, వెల్ఫేర్ సెక్రటరీ విఘ్నేష్, వలంటీర్ దుర్యోధన పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాను

టెక్కలి: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన టెక్కలి నియోజకవర్గానికి వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటానని దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్‌సీపీ టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థిగా దువ్వాడ శ్రీనివాస్‌ను అధిష్టానం ప్రకటించడంతో నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు గురువారం టెక్కలిలోని దువ్వాడ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ కార్యకర్తల అభిమానమే ఈ రోజు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలబెట్టిందన్నారు. వైఎస్సార్‌సీపీ విజయాన్ని సీఎం జగన్‌కు కానుకగా అందజేస్తానని చెప్పారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యుల ఆశీస్సులు, నాయకుల సమన్వయంతో కచ్చితంగా విజయం సాధిస్తానని, అలుపెరుగని సైనికుల్లా పనిచేస్తామని దువ్వాడ పేర్కొన్నారు.



దువ్వాడ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, అభిమానులు

కలెక్టర్‌ను కలిసిన సాయిరాజ్

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ బుధవారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. కంచిలి మండలం అంపురం జంక్షన్‌లో ప్రతి ఆదివారం నిర్వహించే రోజువారీ మార్కెట్‌ను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో నివసిస్తున్న నిజమైన బెంతొరియా ప్రజలకు ఎస్టీ- బెంతొరియా సామాజిక వర్గానికి నేటివిటీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని, ఇచ్ఛాపురం మండలం కొలిగాం, కీర్తిపురం, పాయితారి గ్రామాల్లో మండల కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, కవిటి పీఏసీఎస్ అధ్యక్షుడు దేవరాజ్‌సాహు, బెంతొరియా సంఘ సెక్రటరీ శివబిసాయి పాల్గొన్నారు.



కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న సాయిరాజ్

ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి

కోటబొమ్మాళి: ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారని టెక్కలి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం కోటబొమ్మాళి-1, 2వ సచివాలయం పరిధిలోని ప్రకాష్‌నగర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, సర్పంచ్ కాల్ల సంజీవరావు, జిల్లా రైతు సమాఖ్య సభ్యుడు కవిటి రామరాజు, డీలర్ కృష్ణారావు, వీఆర్‌ఓ పేడాడ అఖిల్, వెల్ఫేర్ అసిస్టెంట్ మాధవి, సర్వేయర్ మెట్ట సుమలత, మత్స్యశాఖ అసిస్టెంట్ బి.సుమలత, డీఏలు మోహన్, ఉపేంద్ర పాల్గొన్నారు.



పథకాల లబ్ధిని వివరిస్తున్న దువ్వాడ వాణి

మంత్రి సీదిరికి సత్కారం

వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడు పంచాయతీ సీతాపురం గ్రామ రైతులు గురువారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొరలకు సర్పంచ్ తమ్మినాన ఢిల్లీరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత నెల 14న పలాసలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బెండి గెడ్డపై రూ.7.03 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపడతామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ యదళ్ల రాజారావు, నాయకులు, రైతులు టి.అప్పారావు, హెచ్.అప్పలస్వామి, టి.రామయ్య, టి.తులసీదాస్, వై.కాళిదాసు, టి.వెంకటరావు పాల్గొన్నారు.



మంత్రి అప్పలరాజు, వెంకటరావుదొరలకు సన్మానిస్తున్న రైతులు

గ్రామ ప్రగతికి 'మన కుటుంబం' కీలకం

వజ్రపుకొత్తూరు రూరల్: గ్రామ ప్రగతికి మన కుటుంబం స్వచ్ఛంద సేవా సంఘం కీలకమని సేవా సంఘ వ్యవస్థాపకుడు, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. పల్లిసారధిలో బుధవారం రాత్రి సేవా సంఘం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ తామాడ ధనరాజ్, రెయ్యి కామేష్, కోదండరావులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని కుసుమ హేమంత్‌రావు, గ్రామ అధ్యక్షుడు బి.మోహన్‌రావు, ఉప్పరపల్లి కృష్ణారావు, షణ్ముఖరావు, అర్జి రామజోగులు, రెయ్యి రుద్రనారాయణ పాల్గొన్నారు.



సన్మాన గ్రహీతలతో సంఘ సభ్యులు, గ్రామస్తులు

కొండప్రాంత రహదారికి శంకుస్థాపన

నందిగాం: కొండల ప్రాంతానికి ముఖ్య రహదారి పెద్దతామరాపల్లి జాతీయ రహదారి నుంచి సాగరంపేట వరకు హై ఇంపాక్ట్ రోడ్డు కింద నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ప్రాంతవాసులు రుణపడి ఉంటారని టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గురువారం నందిగాం మండలం పెద్దతామరాపల్లి జాతీయ రహదారి నుంచి సాగరంపేటకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ టెక్కలి డీఈ రవికాంత్, ఎంపీటీసీ సైలాడ లావన్న, తమిరె దేవేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, కింతల ధర్మారావు, మాదిన గోపాలకృష్ణ, పోలాకి మోహనరావు, పాము అచ్చయ్య, తమిరె షణ్ముఖరావు, బొంగి మోహనరావు, బొంగి హనుమంతురావు, రేగల కూర్మారావు, రోణంకి ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న దువ్వాడ వాణి

రాష్ట్రంలో ప్రజా రంజక పాలన

వజ్రపుకొత్తూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే ప్రజా రంజక పాలన సాధ్యమవుతుందని పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు అన్నారు. నగరంపల్లిలో గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



ఆట అదుర్స్!

మండల స్థాయిలో జరుగుతున్న ఆడుదాం-ఆంధ్రా క్రీడాపోటీలు ఆద్యంతం ఉత్సాహంగా సాగుతున్నాయి. విజయమే లక్ష్యంగా క్రీడాకారులు తుది వరకూ పోరాడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కబడ్డీ పోటీ



సోంపేట: ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో వాలీబాల్ పోటీలు



కోటబొమ్మాళి: హైస్కూల్‌లో కబడ్డీ ఆడుతున్న మహిళా క్రీడాకారులు



ఇచ్ఛాపురం రూరల్: మండల స్థాయి వాలీబాల్ జట్లతో ఎంపీపీ బోర పుష్ప



ఇచ్ఛాపురం: క్రీడాకారులను అభినందిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య



కవిటి: శిలగాంలో క్రీడాకారులకు అభినందనలు చెబుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్